



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

సోమవారం। 15 డిసెంబరు 2025

పేజీలు 8




శాయి సెంటర్ కర్నూలు

# కర్నూలు 'శాయి'ని కాపాడుకుందాం!

- తిరుపతికి తరలించేందుకు లోలోపల మంతనాలు
- మరమ్మత్తులు చేయలేమంటూ సెంటర్ తరలింపుకు యత్నం
- ఇప్పటికే ఎంపికి,జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు
- ఆవేదనలో క్రీడాకారులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలును క్రీడాభివృద్ధిలో అగ్రస్థానంగా నిలిపేందుకు 22ఏళ్ల క్రితం కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(శాయి హాస్టల్) తరలించేందుకు మరమత్తుల పేరుతో యత్నాలు జరుగుతున్నాయి. కర్నూలు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది క్రీడాకారులు తైక్వాండో, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్ వంటి క్రీడల్లో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. అయితే పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన హాస్టల్ ఇంచార్జ్ మరమత్తులు చేయలేమంటూ చేతులెత్తేసి తిరుపతికి తరలించేందుకు ఇప్పటికే

మిగతా 2లో


స్పందనలో ఫిర్యాదు చేస్తున్న సీనియర్ క్రీడాకారులు (ఫైల్)

స్వచ్ఛ నగర సాకారానికి

# కీలక అడుగులు

- కర్నూలు నగర కమీషనర్ పి.విశ్వనాథ్

**కర్నూలు (కెఎంసి), మేజర్ న్యూస్ :** కర్నూలును స్వచ్ఛ నగరంగా సాకారం చేయాలనే లక్ష్యంతో నగరపాలక సంస్థ కీలక చర్యలు చేపడుతోందని నగర పాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. క్లీన్ అండ్ గ్రీన్ సిటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగర పరిధిలోని ఖాళీ స్థలాల్లో విస్తరించిన పిచ్చి మొక్కల తొలగింపునకు 27జెసిబిలతో స్పెషల్ డ్రైవ్‌ను కమీషనర్ ప్రారంభించారు. నగరంలోని ఐదు రహదారుల కూడలి సమీపంలోని పాత ఎస్పీ బంగ్లా వద్ద జెండా


కంపచెట్లను తొలగిస్తున్న దృశ్యం

మిగతా 2లో


జెండా ఊపి స్పెషల్ డ్రైవ్ ప్రారంభిస్తున్న కమీషనర్

# మేమింతే..!!

- ఇన్‌ఛార్జీని లెక్కచేయని నాయకులు
- వర్గాలతో పార్టీలో బేజారు
- అధికారమున్నా లేనట్టే..
- లబోదిబోమంటున్న కార్యకర్తలు

**దేవనకొండ ,మేజర్ న్యూస్ :** అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా ఉంది దేవనకొండ మండలంలోని టిడిపి నాయకులు,కార్యకర్తల పరిస్థితి ఎప్పుడు ఎన్నికలొచ్చినా పార్టీ గెలుపే మా ధ్యేయమంటూనే మరో వైపు వర్గ రాజకీయాలతో అప్రతిష్ఠపాలవుతున్నారు. మొన్నటి వరకు వీరభద్ర గౌడ వర్గం, వైకుంఠం వర్గం అని చెప్పుకుంటూ రాజకీయాలు చేసిన నాయకులు నేడు నియోజకవర్గ ఇన్చార్జీని మార్చినప్పటికీ మండలంలో మాత్రం అదే పరిస్థితి కనిపిస్తోంది. ఇందులో భాగంగా గత బుధవారం మండలంలోని పలు గ్రామాల లో పంచాయతీ భవణ నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఇన్చార్జీ వైకుంఠం జ్యోతి పాల్గొన్నారు. ఈ సమయంలో వారికి ఆయా గ్రామాల నాయకులు భాణ సంచా కాలుస్తూ పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఇంత వరకు కలిసి కట్టుగా వచ్చిన కొందరు నాయకులు ఇన్చార్జీని సైతం లెక్క చేయకుండా మరో సారి వర్గ విభేధాలు చూపుతూ మొహం చాటేశారు.

మిగతా 2లో


మాట్లాడుతున్న జ్యోతి (ఫైల్ ఫోటో)

# కర్నూలు అభివృద్ధి కోసమే కష్టపడుతున్నా

- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్
- మౌర్యఇన్‌లో తెదేపా కర్నూలు నియోజకవర్గ కమిటీల ప్రమాణ స్వీకారం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు అభివృద్ధి కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఆదివారం నగరంలోని మౌర్య ఇన్‌లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్లస్టర్, కోక్లస్టర్ యూనిట్, వార్డు, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని నూతన కమిటీల

మిగతా 2లో


మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

కోతకు గురైన ఎస్.ఆర్.బి.సి

# 9వ బ్లాక్ కెనాల్


9వ బ్లాక్ దెబ్బతిన్న కెనాల్

# నన్ను వేధింపులకు గురి చేస్తున్నారు..!

- నాకేమైన అయితే అధికారులదే బాధ్యత
- గతంలో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- నంద్యాల దేవాదాయశాఖ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సురేఖ


మాట్లాడుతున్న సురేఖ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల దేవాదాయ శాఖ జిల్లా కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సురేఖ తనను కార్యాలయ సిబ్బంది వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ ఏడాది మే నెలలో డిప్యూటి

మిగతా 2లో

# కర్నూలు 'శాయి'ని కాపాడుకుందాం..!

(మొదటి పేజీ తరువాయి)

ఓ పథకాన్ని రూపొందించారు. అందులో భాగంగా శాయి సెంట్రల్ టీం ఇప్పటికే హాస్టల్‌ను పరిశీలించారు. అయితే ఆ అధికారి మాత్రం సెంటర్ తరలింపు వైపు మొగ్గు చూపుతున్నారు. ఆ దిశగా సెంటర్‌లో ఉన్న క్రీడాకారులు, సిబ్బందికి మానసికంగా తిరుపతి కేంద్రానికి ఫోటోలు చూపుతూ తనవైపుకు తిప్పుకుంటున్నట్లు సమాచారం.

**ఫిర్యాదు చేసినా తీరు మారలేదు :** కర్నూలు శాయి హాస్టల్ తరలింపు పై గతంలో కర్నూలు ఎంపి నాగరాజుకు కొందరు క్రీడాకారులు ఫిర్యాదు చేశారు. గత ఏడాది ఎంపి స్వయంగా హాస్టల్‌ను పరిశీలించి హాస్టల్ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఆ దిశగా కేంద్ర క్రీడల మంత్రితో పాటు శాయి సెంట్రల్ ఇంచార్జ్‌కు సైతం లేఖలు రాశారు. అయితే ఇప్పుడు మరలా తరలింపుకు కుట్ర జరుగుతుందని క్రీడాకారులు బాహాటంగానేవిమర్శలు వినిపిస్తున్నారు. మరికొందరు ముందడుగు వేసి స్పందనలో జిల్లా కలెక్టర్ డా.ఏ సిరికి సైతం ఫిర్యాదు చేశారు.

**రినోవేట్ డోంట్ రీలొకేట్ :** రినోవేట్ చేయండి రీలొకేట్ చేయకండి అంటూ కర్నూలులోని జిల్లా క్రీడా సంఘాలు గత వారం రోజులుగా కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంతో పాటు ఇతర క్రీడా మైదానాల్లో క్రీడాకారుల నుండి సంతకాలు సేకరణ చేశారు. ఆ సేకరణ ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు సైతం అందచేశారు. కర్నూలులోనే శాయి హాస్టల్‌ను కొనసాగించాలంటూ తమ గళాన్ని బాహాటంగానే బలంగా వినిపిస్తున్నారు. భవనం ప్రమాదకరంగా ఉంటే అదే స్థలంలో కొత్త భవనాన్ని నిర్మించాలి లేదా స్టేడియం ఆవరణలో ఉన్న హాల్స్ నందు క్రీడాకారులకు వసతిని ఏర్పాటుచేయాలని ప్రధానంగా డిమాండ్ వినిపిస్తుంది. భవనాన్ని మాత్రం తరలిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తున్నారు.

**శిక్షణ మరిచి సెంటర్ తరలింపుకు పైరవీలు :** సెంటర్ ఇంచార్జ్ ఓ క్రీడా విభాగానికి శిక్షకుడు అయినప్పటికీ కేవలం తన స్వార్థం కోసం తన సొంత రాష్ట్రానికి సమీపంలో ఉన్న తిరుపతి నగరానికి సెంటర్‌ను తరలించేందుకు సుముఖత చూపుతున్నారు. శిక్షణ సమయంలో మొబైల్ పట్టుకుని శిక్షణ ఇవ్వడం లేదని క్రీడాకారులు ఆరోపిస్తున్న సంఘటనలు అనేకంగా ఉన్నాయి. అంతేకాకుండా మరొక కోచ్ ఫీల్డ్ కంటే కుర్చీకే పరిమితమయ్యాడనే వార్తలు కూడా తరచుగా వినిపిస్తున్నాయి. దీంతో శిక్షణ మరిచి పైరవీలకు పాల్పడుతున్నారని క్రీడా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి హాస్టల్‌ను కర్నూలులోనే ఉంచాలని మెజార్టీ క్రీడాకారులు గళమెత్తుతున్నారు.

# కర్నూలు అభివృద్ధి కోసమే కష్టపడుతున్నా

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి మాట్లాడారు. పార్టీ క్యాడర్ మొత్తం నిరంతరం కష్టపడి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజల్లో మంచి పేరున్న నాయకులకు అవకాశాలు వాటంతటవే వస్తాయన్నారు. రాబోయే ఎన్నికల్లో సర్వేలు చేసి టికెట్లు కేటాయిస్తామన్నారు. గతంలో తనకు కూడా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చే విషయంలో సర్వేలు చేసి ప్రజల్లో మంచి పేరు ఉన్నందుకే టికెట్ ఇచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. తనను ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారని, మంత్రిగా సిఎం చంద్రబాబునాయుడు అవకాశం ఇచ్చారన్నారు. సిఎం చంద్రబాబు నమ్మకానికి తగ్గట్లుగా కష్టపడుతున్నట్లు టీజీ భరత్ చెప్పారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూనే ప్రతి వార్డులో ప్రధానమైన మూడు సమస్యలు గుర్తించి ముందుగా వాటిని పరిష్కరించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. గూడెం కొట్టాల వాసులకు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు పట్టాలిచ్చినట్లు మంత్రి టీజీ భరత్ గుర్తు చేశారు. ఏ, బి, సి క్యాంపుల్లో క్వార్టర్లలో కూడా అభివృద్ధి చేసేందుకే తాను ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అక్కడ హైకోర్టు బెంచ్, కలెక్టరేట్ కార్యాలయం నిర్మిస్తామన్నారు. అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక అనవసరంగా తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. తప్పుడు వార్తలు రాసే వారిపై న్యాయపరంగా ముందుకెళ్తామన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ప్రతి ఒక్క రూపాయి ప్రజలకు చేరవేయాలని క్యాడర్‌కు చెప్పారు. సోషల్ మీడియాను వాడుకోవాలని ఆయన కోరారు. అనంతపురం నుండి కర్నూలు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ లా డెవలప్ చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు భారీగా వస్తాయన్నారు. తమ ప్రభుత్వం ఇలాగే కొనసాగితే రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే టాప్‌లో ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసం తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. వైసిపి నాయకుడు అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష హోదా కావాలని అడుగుతున్నారని ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలన్నారు. ప్రజలు సరైన తీర్పు ఇచ్చినప్పటికీ వారి వైఖరి మారడం లేదన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటుకే పరిమితం అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్‌సింగ్, కార్పొరేషన్ డైరెక్టర్లు జగదీష్ గుప్త, సంతోష్, సంజీవలక్ష్మి, కాణిపాకం ఆలయ బోర్డు మెంబర్ రాజ్యలక్ష్మి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ శేషగిరి శెట్టి, డైరెక్టర్ మారుతీ శర్మ, కార్పొరేటర్లు జకియా అక్సారీ, పరమేష్, విజయ కుమారి, ఫరాజ్ ఖాన్, పద్మలతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోతకు గురైన ఎస్.ఆర్.బి.సి 9వ బ్లాక్ కెనాల్

- అధికారుల నిర్లక్ష్యం
- పూర్తిగా కొరవడిన ఎస్.ఆర్.బి.సి అధికారుల పర్యవేక్షణ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం నిరంతరం శ్రమిస్తూ వారికి ప్రత్యేకమైన పథకాలను ఏర్పరచి రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుటుందని అంటుంటే రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ అతివృష్టి అనా వృష్టి ఏది వచ్చినా రైతులు పొలాలకు వెళ్లి వాటిని పరిశీలించి ప్రభుత్వం ద్వార నష్టపరిహారం అందేలా చేస్తున్న తరుణంలో బనగానపల్లె ఎస్.ఆర్.బి.సి అధికారులు మాత్రం రైతుల గురించి పట్టించుకున్నపాపాన లేదు. బనగానపల్లె మండల పరిధిలోని మిట్టపల్లె గ్రామ సమీపాన ఎస్.ఆర్.బి.సి 9వ బ్లాక్ కెనాల్ రైతుల పాలిట శాపంగా మారింది. ఈ కెనాల్ కోతకు గురై నీరు బయటకు వెళ్లడంతోపాటు దానికి పూడ్చడానికి ప్రయత్నించిన రైతులు కూడా కాల్వలో దిగితే ఆ మార్గంలకి దూసుకుపోతుండటం జరుగుతుంది. ఓవైపు ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు నిరందించాలన్న సంకల్పంతో ముందుకు వెలుతుంటే అధికారుల అలసత్వం అడుగడుగునా నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. బనగానపల్లె ఎస్.ఆర్.బి.సి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ ఒక్కరోజు కూడా కెనాల్ వెంట దొరికిన పాపాన పోలేదని ఎక్కడైనా సమస్య ఉందంటే ఆరోజు అక్కడికి వెళ్లి హడావుడి చేయడం తప్ప రైతుల కోసం వారు చేసింది ఏమీ లేదని రైతులు వాపోతున్నారు. ఈ పర్యవేక్షణ లేకపోవడంతో కొద్దిమంది రైతులు ఎక్కడపడితే అక్కడ పైపులైన్‌తో నీరు తీసుకెళ్లడానికి నిత్యం తవ్వుతుండటంతో కెనాల్ దెబ్బతింటుందన్నారు. ఇటీవల కాలంలో మట్టిని రైతులు తొలగించడంతో లైనింగ్ దెబ్బతిని సొరంగ మార్గం ఏర్పడినట్లు రైతుల తెలిపారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టి రైతులకు నీరు అందేలా చూడాలని తెలిపారు.

# చదువు, సంస్కారం రెండు అవసరమే

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :**

నేటి సమాజంలోని విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం అలవరుచుకోవడం చాలా ముఖ్యమైన విషయమని పుట్టపర్తి చాగంటి జ్ఞాన సరస్వతి బిరుదాంకితులు అన్నాజి సాయిరాం పేర్కొన్నారు. అల్లూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం శివాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాటి కుటుంబ వ్యవస్థలో విద్యార్థులు తల్లిదండ్రులు వద్ద ఉండే అవకాశం తక్కువ అయినందు వల్ల విద్యా సంస్థలలో వారికి కేవలం చదువు వస్తుందే కాని సంస్కారం అబ్బటం లేదని అన్నారు. ఇప్పటి బాలబాలికలకు, యువతీ యువకులు సంస్కారవంతంగా మెలిగినప్పుడే మంచి సమాజం తయారవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, గురువులు, అధ్యాపకులు ఈ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రామాయణ, భారత, భాగవత పురాణాల్లోని ముఖ్యమైన ఘట్టాలను రాగయుక్తంగా ఆలపించి గ్రామస్తులను అలరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థల చైర్మెన్ సత్యనారాయణ రెడ్డి, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ నగర సాకారానికి కీలక అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ స్పెషల్ డ్రైవ్‌కు కమీషనర్ శ్రీకారం చుట్టారు. అనంతరం బుధవారపేట స్మశానవాటిక పక్కన కొత్తపేట ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో విపరీతంగా ఉన్న పిచ్చిమొక్కల తొలగింపును పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల వల్ల పాములు, తేళ్లు, దోమలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతున్నాయని, పందులు ఆవాసంగా మార్చుకుని పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయని, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు వివరించారు. ఖాళీ స్థలాల యజమానులు స్వచ్ఛందంగా శుభ్రత పాటించకపోతే నగరపాలక సంస్థ చర్యలు తీసుకుని జరిమానాలు విధిస్తుందని, జరిమానా చెల్లించిన తర్వాతనే సంబంధిత భవన నిర్మాణ అనుమతులు, వీఎల్‌టీ, ఆస్తి పన్ను ప్రక్రియలు చేపడతామని కమీషనర్ స్పష్టం చేశారు. అప్పటివరకు ఆ స్థలాలను కార్పొరేషన్ కార్యకలాపాలకు వినియోగించుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈలు పవన్ కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మేమింతే..!!

(మొదటి పేజీ తరువాయి)



భూమి పూజ చేస్తున్న వైకుంఠం జ్యోతి (ఫైల్ ఫోటో)

తమ ఇంటిని రావాలని స్వయంగా ఆహ్వానించినా ససేమిరా అంటూ మరో చోటికి వెళ్లి కూర్చున్నారు. అంతే కాకుండా ఓ వర్గం వారు భోజనాలు పెడితే మేము అక్కడికి రామని చెప్పడంతో పెట్టే వారిని పెట్టనీయక వీరు భోజనాలు పెట్టకపోవగం తో నాయకులు,కార్యకర్తలు ఆకలితో అలమటిస్తూ కార్యక్రమాన్ని ముగించారు. దీంతో అంతా బాగుందనుకున్న టిడిపి నాయకులకు,కార్యకర్తలకు మింగుడు పడటంలేదు. నాయకులే ఇలా వ్యవహరిస్తే కింది స్థాయి కార్యకర్తల పరిస్థితి ఏమిటని వారిలో వారే ప్రశ్నించుకుంటున్నారు. గత కొన్నేళ్లుగా పార్టీ లేనప్పటికీ అధికారంలోకి రావాలనే సంకల్పంతో పని చేశామని అయితే నేడు అధికారం ఉన్నప్పటికీ లేనట్టుగానే ఉందని పలువురు మండి పడుతున్నారు. త్వరలోనే స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నాయకులు అందరినీ కలుపుకొని వెళ్లాల్సింది పోయి ఇలా ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తే పోటీలో ప్రత్యర్థి పార్టీ కాకుండా టిడిపి నుండి టిడిపి వారికేంటుందని మధ్యలో ప్రత్యర్థి పార్టీ బలోపేతం కావడం ఖాయమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇన్చార్జి వారు జోక్యం చేసుకుని గ్రామాలలో వర్గ విభేదాలకు తావు లేకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని లేకపోతే పార్టీకి జరుగబోయే పరిణామాలు జరుగుతాయని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# నన్ను వేధింపులకు గురిచేస్తున్నారు..!

(మొదటి పేజీ తరువాయి)

కమీషనర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమని తనకేమైనా అయితే అధికారులే బాధ్యత వహించాలి అంటూ సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయంలో పనిచేస్తున్న రికార్డు అసిస్టెంట్ కృష్ణ, ఇన్‌స్పెక్టర్ హరిచంద్రా రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతిలు గత కొన్ని నెలలుగా పలు విధాలుగా తనను ఇబ్బందులకు గురిచేస్తూ వేధిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. ఈ నెల 6న రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్, తిరుపతి రీజినల్ జాయింట్ కమీషనర్, కర్నూలు డిప్యూటి కమీషనర్‌లకు తాను మరోసారి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 12న డిప్యూటి కమీషనర్ గురుప్రసాద్ నంద్యాల డిఈఓ కార్యాలయంలో పాలనా విషయాలపై ఈఓలతో సమావేశం నిర్వహించారు. కానీ తాను పంపించిన ఫిర్యాదుపై ఎలాంటి వివరణ కోరలేదని సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. తాను త్రాగేనీటిలో ఏదో కెమికల్ పౌడర్ కలుపుతున్నారని ఆరోపించారు. అలాగే తనకు తెలియకుండా తన పరిధిలోని రికార్డులను తీసుకెళ్తున్నారని ఆరోపించారు. డిప్యూటి కమీషనర్ గురుప్రసాద్ తాను పంపించిన ఫిర్యాదుపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళను ఈ విధంగా ఇబ్బందులకు గురిచేస్తున్నా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. గతంలో జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయంలో డిఈఓ మోహన్ సమక్షంలో కృష్ణ తనను దుర్భాషలాడుతూ దాడికి ప్రయత్నించాడంటూ ఆరోపించారు. తనకు చిన్న బాబు, తల్లి మాత్రమే ఉన్నారని ఇప్పటికైనా బాధ్యులైన వారిని విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. తనకు ఏమైనా అయితే అధికారులే పూర్తి బాధ్యత వహించాలని ఆవేదన వ్యక్తం చేశారు.





అధికారులకు పంపించిన లెటర్ , డిఈఓ కార్యాలయం

## అహోబిలంలో కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు భూమి పూజ..

**- భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తాం.. - శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ కమిటి సభ్యులు..**



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్య క్షేత్ర మైన అహోబిలంలో శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ కళ్యాణ మండపం కొరకు సత్రం అధ్యక్షుడు శెట్టి విజయ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా కాంపౌండ్ వాల్ పూజా కార్యక్రమం ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, శ్రీ కృష్ణ దేవరాయ కళ్యాణ మండప అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. భక్తులకు మెరుగైన వసతుల కల్పనకు శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ సంఘం తరపున కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసేటి నాగిరెడ్డి, కొట్కూరు తిరుపాలు, పత్తి సూర్యనారాయణ, గూడూరు సంజీవ రాయుడు, యామా గురప్ప, కొల్లం పుల్లయ్య, సిద్ధి సత్యం, కొండపేట వీరయ్య, మైలేరి మల్లయ్య, పత్తి బ్రహ్మయ్య, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, దూలం మెగా చైతన్య, బండి రామచంద్రుడు, డ్రైవర్ చిన్న నరసింహుడు, హరి కృష్ణ, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## అహోబిలంలో రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పూజలు



సన్మానిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్ర మైన అహోబిలంలో రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ వి.వెంకట బసవరాజు దంపతులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన అహోబిలం చేరుకోగానే అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి సుస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఎగువ దిగువ అహోబిలం లో కొలువు దిరిన శ్రీ జ్వాల నరసింహ స్వామి, చెంచులక్ష్మి అమ్మవార్లను దిగువ అహోబిలంలో వెలిసిన ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వైస్ ఛాన్సర్ దంపతులను వేద మంత్రాలతో ఆశీర్వదించి శాలువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ వెంకట బసవరాజు మాట్లాడుతూ పురాతన దేవాలయాలను కూటమి ప్రభుత్వం ఎంతో చొరవ తీసుకొని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. వీరు వెంట అధ్యాపకలు వి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఈత క్రీడాకారులను అభినందించిన ఎంపి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 69వ నేషనల్ స్కూల్ గేమ్స్‌లో పాల్గొంటున్న కర్నూలు ఈత క్రీడాకారులను ఎంపి బస్తిపాటి నాగరాజు అభినందించారు. అండర్-19 విభాగంలో పాల్గొంటున్న పి హేమలత, అండర్-17విభాగంలో పాల్గొంటున్న కె శృతి, సిరి చేతన్‌రాజ్, పి లహరిలను ఢిల్లీలో ఎంపి అభినందించారు. వారు పాల్గొంటున్న ఈవెంట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.



ఈత క్రీడాకారులతో ఎంపి నాగరాజు

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రౌడీషీటర్లు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లకు, నేర చరిత్ర గల వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## డోన్‌లో ఘనంగా రావ్ బహదూర్ బి.పి.శేషారెడ్డి వర్ధంతి వేడుకలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** డోన్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రావ్ బహదూర్ బి.పి.శేషారెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా ఆదివారం డోన్ పట్టణంలోని పాతబస్టాండ్ సర్కిల్ నందు ఉన్నటువంటి ఆయన విగ్రహానికి డోన్ వైయస్ఆర్‌సిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్‌హుస్సేన్, నాయకులు ధారా ప్రతాప్‌రెడ్డి, కురుకుంద హరి, పాలుట్ల రఘురాం, చలం వంశీ, మేడా రఘు, కృష్ణ, ఎల్లీశ్వర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు

## సేవా కార్యక్రమాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** సేవా కార్యక్రమాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని సిఐడి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి పెద్దయ్య నాయుడు, జిల్లా చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్, ఇన్‌స్పెక్షన్ కమిటీ మెంబర్, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ప్రతినిధి లయన్ డా. రాయపాటి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి లయన్ కెడిజే బాబు, లు అన్నారు. పేద, అనాధ పిల్లల సంక్షేమానికి అందరూ ముందుకు రావాలని సేవ చేయడమే నిజమైన మానవత్వం అని ఆదివారం అభయగిరిలోని బాధిత పిల్లలకు ఉచిత బట్టలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు మనమందరం సహాయ, సహకారాలు అందించాలన్నారు. సుమారు రూ.50వేలు విలువైన వస్త్రాలు, నిత్యావసర సరుకులు బాధిత పిల్లలకు అందచేశారు. కార్యక్రమంలో నవమణి, ఉపాధ్యాయురాలు చిన్నమ్మ బాయి, మెర్సీ హోం లెప్రసీ అండ్ ఎయిడ్స్ సెంటర్ ఇంచార్జ్ సిస్టర్ సారంగా, సిస్టర్ సిని, దివ్య తదితరులు పాల్గొన్నారు.



బాధిత పిల్లలకు దుస్తులు, సరుకులు అందచేసిన సభ్యులు

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేక ధర్నాను జయప్రదం చేయండి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామాంజినేయులు**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి కె.రామాంజినేయులు

**డోన్, మేజర్‌న్యూస్:** ఈనెల 18వ తేదిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా ఆర్‌డిఓ కార్యాలంయ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామాంజినేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్యలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని స్థానిక నక్కిరామన్న భవనం నందు సిపిఐ పట్టణ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారని, అందులో పది కళాశాలలకు భవనాలు కూడా నిర్మించారని అయితే కూటమి ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌కు అప్పజెప్పాలని చూడడం దారుణమన్నారు. కావున కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణను ఆపకపోతే సిపిఐ తరపున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి బి.నారాయణ, పట్టణ కార్యదర్శి మోట రాముడు, సహాయ కార్యదర్శులు ఎన్‌కె.రామమోహన్, ఎం.పుల్లయ్య, నాయకులు కె.నాగరాజు, ఎస్.పులిశేఖర్, పార్టీ శాఖ కార్యదర్శులు జి.అబ్బాస్, మద్దయ్య, వెంకటేష్, రామ్మోహన్, అక్బర్, జులేఖ,ప్రమీళ, వనం లక్ష్మి, ఖాదర్, షంషీర్, సుంకన్న, కోన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

**-ఏపీజీఈఏ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, వాటిని పరిష్కరించాలని ఏపీజీఈఏ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప పేర్కొన్నారు. ఆదివారం రాజమండ్రి లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప, కోశాధికారి పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యోగులకు రావాల్సిన సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు, బకాయిలపై సమావేశంలో ప్రధానంగాచర్చించామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కె ఆర్.సూర్యనారాయణ ప్రభుత్వ ఉద్యోగులకు సుమారు రూ. 35,000 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయని,ఈ బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని. అలాగే, ప్రతి నెల 1వ తేదీనే ఉద్యోగుల జీతాలు, పింఛన్లు ఎటువంటి ఆలస్యం లేకుండా జమ చేయాలి అని ప్రభుత్వాన్ని కోరారన్నారు. సచివాలయ ఉద్యోగులకు పదోన్నతి ఛానల్ (గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను ప్రస్తావిస్తూ.. సాధారణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వారిని పరిగణించి, వారికి పదోన్నతి ఛానల్ ఉన్న శాఖలకు తక్షణమే కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారన్నారు అంతేకాక, వారికి లిఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ ను అమలు చేయాలని మెరుగైన పీఆర్సీ, ఐఆర్ కావాలన్నారు. ఉద్యోగుల జీవన ప్రమాణాలకు అనుగుణంగా వేతన సవరణ కమిషన్ (పిఆర్సి )ను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, మెరుగైన లిలితక్షణ ఉపశమనం (ఐ ఆర్) ను మంజూరు చేయాలని ఈ సమావేశంలో తీర్మానించారన్నారు. ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 26 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని నన్నూరు గ్రామంలో అమీలియో ఆసుపత్రి వైద్యులు ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యులు కంటిచూపు, షుగర్, బిపి, ఈసిజి తదితర పరీక్షలను ఉచితంగా చేశారు. అనంతరం గ్రామ పెద్దలు, అమీలియో ఆసుపత్రి వైద్యులు డా. శైలజ, డా. రమాదేవిలు మాట్లాడుతూ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆదేశాల మేరకు నన్నూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు వాటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం కోసం గ్రామాల పెద్దలు తమను 9182179346 ను సంప్రదించవచ్చని వరప్రసాద్ తెలిపారు. ఆప్తోల్మాలజీ టెక్నీషియన్ చంద్రహాస్, టుడీకో టెక్నీషియన్ కళ్యాణి పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

## జాతరలో పాల్గొన్న తెదేపా నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని గుమ్మితం తాండ గ్రామంలో ఉప సర్పంచ్ శివ గృహంలో నిర్వహించిన సుంకులమ్మ జాతరలో టిడిపి మండల అధ్యక్షులు దుగ్గపూటి నాగిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నారాయణ నాయక్, వెంకటేష్ నాయక్, భీమా నాయక్, హుస్సేన్ బాష తదితరులు పాల్గొన్నారు.



సూర్య



## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల విజేతలు గా శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు

**-సీనియర్స్ మరియు జూనియర్స్ రెండు విభాగాలలో శాంతినికేతన్‌కే విజయం**

**-విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన డాక్టర్ రామకృష్ణారెడ్డి,సుధాకర్**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్‌లో గల శ్రీ శాంతినికేతన్ సీబీఎస్ఈ విద్యాసంస్థల క్రీడా మైదానం లో ఈ నెల 13, 14 తేదీలలో ఉత్సాహభరిత వాతావరణంలో క్రీడా పోటీలకు వేదికైంది. నంద్యాల జిల్లా క్రీడాభారతి ఆధ్వర్యంలో కేవలం పాఠశాల బాలుర కోసం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు అత్యంత విజయవంతంగా నిర్వహించారు.రెండు విభాగాల్లోనూ శాంతినికేతన్‌కే విజయం వరించింది.ఈ పోటీల్లో సీనియర్స్ విభాగంలో శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి విజయకేతనం ఎగురవేశారు. డోన్ పట్టణానికి చెందిన శ్రీ సుధ విద్యాసంస్థల విద్యార్థులు రన్నర్స్ గా నిలిచారు. అదే విధంగా, జూనియర్స్ విభాగంలోనూ శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల విద్యార్థులే ఛాంపియన్‌గా నిలవగా, డోన్ శ్రీ సుధ విద్యార్థులు రన్నర్స్ గా స్థానం దక్కించుకున్నారు. రెండు విభాగాల్లోనూ శాంతినికేతన్ ఆధిపత్యం ప్రదర్శించడం విశేషం.ఉత్తమ క్రీడాకారుల వివరాలువ్యక్తిగత ప్రదర్శన ఆధారంగా ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసి సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రీడాభారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా క్రీడాభారతి అధ్యక్షులు సూర్యదేవర సుధాకర్ హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా, జూనియర్స్, సీనియర్స్విభాగాలలో విద్యార్థులనువిజేతలుగా నిలిచేందుకు చక్కటి శిక్షణనిచ్చిన వాలీబాల్ కోచ్ అజయ్ కుమార్‌ను అతిథులు,శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల యాజమాన్యం అభినందించారు.

## ఐఎంఏ ఉచిత వైద్య సేవలు అభినందనీయం

**– మంత్రి ఎన్ఎండి ఫరూక్**



వైద్య శిబిరం ప్రారంభిస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఐఎంఏ వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఆదివారం నంద్యాల ఫరూక్ నగర్ వద్ద నంద్యాల ఐఎంఏ, శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మంత్రి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పేదలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందించడం సంతోషకరమని అన్నారు. ఇదే విధంగా నంద్యాల పట్టణంలో పేద కాలనీలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఐఎంఏ నంద్యాల కార్యదర్శి, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా.మహమ్మద్ రఫీ, డా.మధుసుధన్ రెడ్డిలు మాట్లాడుతూ మంత్రి సహకారం, సూచనలు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం పై ఆయన చూపిస్తున్న ఆసక్తి, సేవా భావం తమకెంతో భరోసా ఇస్తుందని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఐఎంఏ అధ్యక్షులు డా.శ్రీనివాసులు, సీనియర్ వైద్యులు డా.గెలివి సహదేవుడు, శాంతిరామ్ ఆసుపత్రి వైద్యులు కార్డియాలజిస్ట్ పవన్‌కుమార్ రెడ్డి, డా.రాకేష్ రెడ్డి, డా.ఆషియా సుల్తానా, డా.జాకీర్ హుస్సేన్, డా.ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో సుమారు 1000 మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

## హిందూ సమ్మేళనం జయప్రదం చేయండి

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో త్వరలో జరుగబోయే హిందూ సమ్మేళనం జయప్రదంచేయాలని వివిధ కులసంఘ పెద్దలు ఎంపిపి లవకుశీరన్న, నాడిగేని నాగరాజు, శ్యామ్‌సుందర్‌రాజ్‌దొర, షోరూం బసవ అన్నారు. ఆదివారం మార్కెండేయ దేవాలయంలో అన్ని కులస్థుల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 21న కోసిగిలో జరుగబోయే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. ప్రతి హిందువు ఈ సమ్మేళనంలో పాల్గొని ప్రతి ఒక్కరు జయప్రదంచేసే బాధ్యత ఉందన్నారు. దేశ అభివృద్ధికి భారతీయులందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు తెలిపారు. భారతదేశం అంటేనే హైందవ ధర్మానికి సూచిక అని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల మన సంప్రదాయాలతోపాటు ఆధ్యాత్మికత కూడా పెరుగుతుందని వారు అన్నారు. అయితే ఈనెల21న కోసిగయ్య తేర్‌బజార్‌నందు జరుగబోయే హిందూ సమ్మేళనానికి అర్లబండ మఠం పీఠాధిపతులు సద్గురు మఠ్రిస్వామితాత, అవ్యకాంతానంద సరస్వతీ శివరాం ఆవదూత ఆశ్రమం, కామవరంకు చెందిన శ్రీశ్రీశ్రీ శోత్రీయ బ్రహ్మనిష్టస్వామి, ఆర్‌యస్‌యస్ సభ్యులు హాల్వి రాఘవేంద్ర పాల్గొనడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అనంతరం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు.



వాల్‌పోస్టర్‌ను విడుదల చేసిన కులపెద్దలు

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:** నేడు మండల కేంద్రమైన దొర్నిపాడు లోని తహశీల్దార్ కార్యాలయం లో ప్రజల సౌలభ్యం కోసం మండలస్థాయి అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సుభద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రతి సోమవారం ఇకపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారుల వద్దకు జిల్లా కేంద్రానికి వెల్ల వలసిన అవసరం లేదని ప్రజల సౌలభ్యం కోసం ప్రతి సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలోనే మండల స్థాయి అధికారులతో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు అందుబాటులో ఉంటామని ఆమె తెలిపారు. కావున ప్రజలు మీ సమస్యలను అర్జీల రూపంలో మండల తహశీల్దార్ కార్యాలయంలోని అధికారులకు నేరుగా సమర్పించి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. సాధ్యమైనంత వరకు మండల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపుతామని పరిష్కారం చూపలేనివి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుభద్ర, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



తహశీల్దార్ సుభద్ర (ఫైల్ ఫోటో)

## గ్యారెంటీలు అక్కర్లేదు..బిసిలకు రాజ్యాధికారం ఇవ్వండి..

**ః– ఏఐబిఎస్పీ జాతీయ సమన్వయకర్త పూర్ణచంద్రారావు**




మాట్లాడుతున్న ఏఐబిఎస్పీ జాతీయ సమన్వయకర్త పూర్ణచంద్రారావు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** మాకు ఆరు గ్యారెంటీలు, మూడు గ్యారెంటీలు అక్కర్లేదు బిసిలకు రాజ్యాధికారం ఇవ్వాలని ఏఐబిఎస్పీ జాతీయ సమన్వయకర్త, ఉమ్మడి ఏపి మాజీ డిజీపి డా.జె పూర్ణ చంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించిన ఓబిసి మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఓ ప్రధాన నియోజకవర్గంలో భార్య, భర్త, కూతురు అందరూ ఒకరి తర్వాత ఒకరు ఎమ్మెల్యేలే అవుతున్నారని, కూతురు హైదరాబాద్‌లో కేసుల్లో ఇరుక్కున్నా కూడా ఇక్కడ మాత్రం ఎమ్మెల్యేగా గెలుస్తున్నారని ఇదేం వ్యవహారమని ప్రశ్నించారు. ఒక నియోజకవర్గం అంతా వాళ్లకు రాసి ఇచ్చేసినట్లు భావిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటి వరకు బోయలు కేవలం 17మందే ఎమ్మెల్యేలయ్యారని నిజానికి 91మంది వరకు అవ్వాలని దాని ఆధారంగా మనం ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో బామ్‌సెఫ్ జాతీయాధ్యక్షుడు వామన్ మేశ్రం, రాష్ట్రీయ ఫిచ్ డా. వర్గ్ మోర్చ జాతీయ అధ్యక్షుడు చౌదరి వికాస్ పటేల్, మాజీ ఎంపి సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొని బిసిల సమస్యలపై సమగ్రంగా చర్చించారు.

## రక్తదాతను సన్మానించిన సిఐ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** నగరంలోని టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న చిన్న సుంకన్న రక్తదానం చేయడంతో ఆదివారం సిఐ నాగరాజారావు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా టుటౌన్ సిఐ నాగరాజారావు మాట్లాడుతూ అరుదైన బ్లడ్ గ్రూప్ కలిగిన బ్లడ్ గ్రూప్ కలిగిన కానిస్టేబుల్ చిన్న సుంకన్న ఇప్పటివరకు 50సార్లు రక్తదానం చేయడం గొప్ప విషయమన్నారు. వెయ్యిమందిలో ఒకరి మాత్రమే ఉండే బ్లడ్ గ్రూప్ కలిగి ఉన్న చిన్న సుంకన్న ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేస్తూ వారి ప్రాణాలు నిలబెడుతున్నాడన్నారు. అందులో భాగంగానే కానిస్టేబుల్ చిన్న సుంకన్న సన్మానించినట్లు తెలిపారు.



రక్తదాత చిన్న సుంకన్నను సన్మానిస్తున్న సిఐ

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**– ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మంత్రాలయం మండల కేంద్రంలో గద్వాల పట్టణానికి చెందిన చింతరేవుల ఆంజనేయ స్వామి పూజారి చక్రపాణి జోషి పద్మావతి వసతి గృహం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశం నలుమూలల నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వెంట వైసీపీ మంత్రాలయం మండల అధ్యక్షుడు భీమిరెడ్డి, రవిరెడ్డిలు పాల్గొన్నారు.



మఠం సన్నిధిలో ఎమ్మెల్యే

## మానవత్వానికి చిరునామాగా ప్రశాంత్ కుటుంబం

**– ప్రశాంత్ మృతదేహానికి నివాళులర్పించిన సిఐ రాము**

**– అవయవ దానంతో చిరంజీవిగా ప్రశాంత్**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పుట్టెడు దుఃంలోను కుమారుడి అవయవాలు దానం చేసి పలువురికి ప్రాణ దానం చేసి మానవత్వానికి చిరునామాగా ప్రశాంత్ కుటుంబం నిలిచిందని ఆత్మకూరు సిఐ రాము అన్నారు.శనివారం పాములపాడు మండలం భానుముక్కల టర్నింగ్ వద్ద రోడ్డు ప్రమాదంలో ప్రశాంత్(32) మృతి చెందగా అతని కుటుంబం అవయదానం చేసింది. ప్రశాంత్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రాము మాట్లాడుతూ శుక్రవారం బైక్ అదుపు తప్పడంతో ప్రశాంత్ అనే యువకుడికి తలకు తీవ్రగాయమై రోడ్డుపై నిస్సాహయ స్థితిలో పడి ఉండగా అటుగా వెళ్తున్న ఎవ్వరూ కూడా పట్టించుకోక పోవడం బాధకరమని, అందువల్లే ప్రశాంత్‌కు తీవ్ర రక్తస్రావం కావడంతో ఆసుపత్రికి వెళ్ళినా కోలుకోలేక మృతి చెందారన్నారు. కాస్త మానవత్వం చూపించి ఉంటే తమ కుమారుడు బ్రతికేవాడని తల్లిదండ్రుల పడుతున్న ఆవేదన కలిచివేసిందన్నారు. తమ కుమారుడిపై మానవత్వం చూపకపోయినా మాలో మానవత్వం ఉందని నిరూపిస్తు పుట్టెడు దుఃఖంలో కూడా తన కుమారుడు ప్రశాంత అవ యవాలను దానం చేసి మానవత్వానికి చిరునామగా నిలిచారని, అలాంటి కుటుంబాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఏవ్వరు చనిపోవాలని కోరుకోరు , ప్రమాదాలపై పోలీసు శాఖ తరుపున అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రమాదవశాత్తు ఎవ్వరైన మరణిస్తే అవయవ దానం చేసి పలువురికి ప్రాణదానం చేయాలని ఆయన కోరారు. ప్రశాంత్ మరణించినా అవయదానంతో చిరంజీవిగానే ఉన్నారని, ప్రతి ఒక్కరు ప్రశాంత్ కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.



ప్రశాంత్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న సిఐ రాము

## అభివృద్ధికి అడుగు వేస్తాం- మాజీ టీడీపీ ఇంచార్జీ కృష్ణమ్మ

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి దిశగా ముందడగు వేసిందని మాజీ టీడీపీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. ఆదివారం ఏళ్లతరబడి నిర్లక్ష్యాని కి గురైన ఆదోని నియోజకవర్గం సుల్తానపురం గ్రామంలో ఆమె మట్టి రోడ్డు మరమ్మత్తులు, డ్రైనేజీపనులను స్వయంగా పర్యవేక్షిస్తూ, ప్రారంభించారు.



గ్రామంలో సమస్యలను తెలుసుకుంటున్న కృష్ణమ్మ

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాలకులు మారినా ప్రజల సమస్యలు మారలేదు. కానీ ఇప్పుడు మాటల పాలన కాదు – పని పాలన ప్రారంభమైంది. దత్తత తీసుకున్న సుల్తానాపురం గ్రామాన్ని అభివృద్ధి మోడల్ గ్రామంగా మార్చడం నా బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రాజశేఖర్, లక్ష్మీ నారాయణ, నాగరాజు, భాస్కర్, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి – బి.సి రాజారెడ్డి

**– వాహనదారులను ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమానికి శ్రీకారం**

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అతివేగం అజాగ్రత్తతో మృత్యువు మీ ముందే అనే నినాదంతో రూపొంచిని పోస్టర్‌లను బి.సి రాజారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.సి రాజారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతుండటంతో వాహనదారులు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు తన సొంత డబ్బులతో పోస్టర్‌లను ముద్రించి విస్తృతంగా ప్రచారం చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ మేరకు పోస్టర్‌లను ఆవిష్కరించి ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రచారం మొదలుపెట్టామన్నారు. భవిష్యత్తులో ఇతర మాద్యమాల ద్వారా కూడా రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా ప్రచారం చేసి వాహనదారులను చైతన్యం చేస్తామన్నారు. మత్తు పదార్థాలను సేవించి వాహనాలు నడపడం నేరమని అత్యంత ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదని



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బి.సి రాజారెడ్డి

అలా నడపడం ద్వారానే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. వీటితోపాటు సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహననాలు నడపవద్దన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎన్నో అవగాహన సదస్సులు ఈ ప్రమాదాలపై నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషన్, యూనియన్ నాయకులు వలి, శ్రీనివాసులు, అమిర్‌జాన్, చౌడయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పండిన పంట పొలాల్లోకి చెరువు నీరు

**- మొలకలు ఎత్తుతున్న వరి ధాన్యం - ఆందోళనలో రైతులు**

**- లస్కర్లును నియామకం చేసి పంట పొలాలను కాపాడండి**

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని ముత్యాలపాడు ఎర్ర చెరువు, ఢీ వనిపెంట చెరువుల నీరు పండిన పంట పొలాల్లోకి రావడంతో వరి మొక్కజొన్న ఇతర పైరులు మొలకేతుతున్నాయ రైతులు ఆందోళన



చెందుతున్నారు. చెరువుల నీటి భద్రత కోసం లస్కర్లను నియమించి మీరు వృధా కాకుండా చూడాలని పలువురురైతులు కోరుతున్నారు.ఎక్కువ వర్షాల వల్ల చెరువు కట్టలకు నాసిరకం గాయాయని, వాటి మరమ్మతులను కూడా సంబంధిత అధికారులు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఎర్ర చెరువు కింద 539 ఎకరాల ఆయకట్టు ఉందని, డి వనిపెంట 450 ఎకరాల పొలం ఆయకట్టు ఉందని రైతులు తెలిపారు. చెరువుల ఉండే స్లూయిసులు నీళ్లు వదిలేందుకు, సాగునీటి సరఫరా నిర్వహణకు లస్కర్లను నియమించకపోవడంతో సాగునీరుపెద్దఎత్తున వృధా అవుతున్నాయి. ఇటీవల ముత్యాలపాడు ఎర్ర చెరువు సాగునీటి సంఘానికి నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఇండ్ల గోపాల్ రెడ్డి ని ఆయకట్టు రైతులు శిధిలావస్థకు చేరుకున్న స్లూయిసుల మరమ్మత్తు సాగునీటి నిర్వహణకు లస్కర్లను ఏర్పాటు చేయవలసినదిగా నిలదీశారు. దీంతో ఈ సమస్యలను ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు స్పందించకపోవడంతో రూ 50,000. సొంత నిధులతో కొత్త స్లుయిస్ గేట్లను ఏర్పాటుచేసిన వాటిని నిర్వహణ కు లస్కర్ నువ్వు ఏర్పాటు చేయకపోవడంతో చెరువులోని సాగునీరు వృధా కాడమే కాక పంట పొలాల్లోకినీరు చేరడమే కాక, పండిన పంట కోతకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లస్కర్లను ఏర్పాటు చేసి మీరు మీరు వృధా కాకుండా కాపాడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఓలా బైక్ అమ్మకాలు నిషేధించాలి

**:– ఓలా బైక్ వద్దు..ఈ బాధ వద్దు..**

**:– చార్జింగ్ బైక్ కొంటే డబ్బులిచ్చి సమస్య కొనుక్కున్నట్లే**

**:– ఈఎంఐకి పూటకి 10మార్లు చేస్తున్న ఫైనాన్స్ కంపెనీలు**

**:– ఈ ప్రజా సమస్యను పరిష్కరించేదెవరు పరిష్కారం సాధ్యమేనా**

**:– నాకు సంబంధం లేదంటున్న సేల్స్ హెడ్ యజమాని**

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** నగరంలోని నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో ఉన్న ఓలా చార్జింగ్ బైక్ వినియోగదారుల బాధ వర్ణణాతీతం. ఓలా చార్జింగ్ బైక్ కొనుగోలు చేయడం సమస్యలను కొనుక్కోవడంతో సమానమని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కల్లూరు శ్రీనివాస్ నగర్‌కు చెందిన బుడగ జంగాల సింగోటం అనే వ్యక్తి వ్యాపారం నిమిత్తం ఓలా చార్జింగ్ బైక్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. 8నెలల కిందట వాళ్ల బైక్ బుక్ చేయగా నాలుగు నెలలకు తనకు అందినట్లు తెలిపారు. నాలుగు నెలల్లో నాలుగుసార్లు రిపేర్ సమస్యతో ఓలా షోరూంను ఆశ్రయించినా సమస్య పరిష్కారం కాలేదు. 252మైలేజీ వస్తుందని నమ్మబలికి అమ్మి ఓలా బైక్ 100లోపే మైలేజ్ ఇస్తుందని ఆవేదన చెందారు. పెట్రోల్‌కు భయపడి చార్జింగ్ బైక్ కొని సమస్యను తగిలించుకున్నట్లు అయిందన్నారు. ఓలా చార్జింగ్ బైక్‌ను కొనుగోలు చేసిన 90శాతం మంది సమస్యతో సతమతమవుతున్నారు. అమ్మేటప్పుడు నిజాయితీ లేని మాటలతో నమ్మించి ఓలా బైక్ అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బైక్ సమస్యను పరిష్కరించడానికి 10రోజులు టైం తీసుకుంటున్నారు. ఈ షోరూం నందు సేల్స్ హెడ్‌మాత్రమే ఉంటాడు. బైక్ రిపేర్ టెక్నీషియన్స్ మాకు సంబంధం లేదు ఓలా కంపెనీని అడగండి అని బొంకుతున్నారు.



ఓలా సేల్స్ హెడ్, యజమాని రెండూ ఇతనే, బాధితుడు బుడగ జంగాల శింగోటం

స్పందించని షోరూం సిబ్బంది ఓలా బైక్ అమ్మకాలు నిషేధించాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. ఫైనాన్స్ కంపెనీ వారు మాత్రం పూటకు పది సార్లు ఫోన్ చేసి నరకానికి స్పెల్లింగ్ రాయిస్తున్నారు. ఆ బాధ వర్ణణా తీతం ఇంత నిర్లక్ష్యంగా ఉన్న ప్రైవేటు సంస్థను ప్రభుత్వ సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఓలా బైక్ కొనుగోలును నిషేధించాల ని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ప్రజా సమస్యపై ఓలా షోరూం సేల్స్ హెడ్‌ను సూర్య పాత్రికేయుడు షోరూంను సంప్రదిం చగా ఓలా చార్జింగ్ బైక్ అమ్మడం వరకే నా బాధ్యత అన్నారు. అమ్మ కానికి ముందు ఓలా బైక్ నియమ, నిబంధనలు క్షుణ్ణంగా వివరిం చండి అని ప్రశ్నించగా వినియోగదారులు అడిగిన ప్రశ్నలకు మాత్ర మే సమాధానం చెబుతాను కానీ సమస్యను చెబుతూ అమ్మడం మా పని కాదని సేల్స్ హెడ్ అన్నారు. సర్వీసుకు నాకు సంబంధం లేదు, వినియోగదారులు లీగల్‌గా వెళ్లొచ్చని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.

## మంత్రిని కలిసిన మైనార్టీ ఎంప్లాయిస్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆల్ మైనార్టి ఎంప్లాయిస్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో రాష్ట న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైనార్టి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రికి నాయకులు వినతిపత్రం అందించారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మైనార్టి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఫౌండర్, చైర్మెన్ అహమ్మద్ హుస్సేన్, రాష్ట్ర అధ్యక్షులు ఇమ్రాన్ బాషా, రాష్ట్ర గౌరవాధ్యక్షులు అబులైస్, ప్రధాన కార్యదర్శి అంజద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో ఫాతేహాలు సమర్పించిన మంత్రి బి.సి

**బనగానపల్లె,మేజర్‌న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని పాతబస్టాండు ప్రాంతంలో హజరత్ సయ్యద్ సిద్ధిఖీ జలాల్ రహమతుల్లా అలైహి హజరత్ సయ్యద్ జహియుద్దీన్ షా ఖాద్రి ర.హ అలైహి, హజరత్ సయ్యద్ మీర్ పాషమ్ అలి ఉరుసు డెహలివాలే సాహెబ్ దర్గా నందు ఆదివారంనాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఫాతేహాలు సమర్పించారు. దర్గాలో పూలషేరా దట్టిని సమర్పించి దర్గా మత పెద్దలతో ఆశిర్వాదం పొందారు.



# ఆదోని జిల్లాపై మీనమేశాలు ఎందుకు..?

**★కూటమి నేతలు తలోమాటలో ఆంతర్యం పై బుట్టా మండిపాటు**

**★ఆదోని జిల్లా పై నిరసన తెలుపుతున్న జేఏసి నాయకులకు సంఘీబావం**

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో కరువు పాత్రంగాను, విద్యలోను అభివృద్ధిలోను ఇలా అన్నింటలో వెనుకబాటుతనం అధికంగా ఉన్న ఆదోని డివిజన్ ప్రంతాన్ని జిల్లా ప్రకటించడంలో కూటమి పాలకులు మీసమేశాలు లెక్కపెట్టడం ఏంటని కర్నూలు మాజీ ఎంపి, వైకాపా పార్లమెంటరీ సమన్వయకర్త బుట్టా రేణుక ఆదోని డివిజన్‌లోని నాయకుల తీరును ప్రశ్నించారు. ఆదివారం ఆదోని జిల్లా ఏర్పటు చెయ్యాలని జేఏసి నాయకులు నాలుగు రోజులుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందుకు ఆమె సఘీబావం తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదోని జిల్లా చేసుకుని పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి బాటలు వెయ్యాలని ప్రజల ఆకాంక్షలపై నేతలే నీళ్లు జల్లుతున్నారని దుయ్యబట్టారు. ఆదోని జిల్లా చెయ్యాలనే ఉద్యమం ఊపందుకుంటున్న సమయంలో కూటమి నేతలు తలోమాట మాట మాట్లాడి జిల్లా కాకుండా అడ్డుకునే కుతంత్రాలకు దారులు వేస్తున్నారనే భావనను ప్రజల్లో కలిగిస్తున్నారన్నారు. ప్రాంతీయ నాయకులు ఎమ్మిగనూరు, పత్తికొండ జిల్లాలుగా ప్రకటించాలని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నాడు జగనన్న పాలనలో పార్లమెంట్ నియోజకవర్గాన్ని మాత్రమే జిల్లా చేశారని అదనంగా ఒక జిల్లా ఏర్పాటు చేసుంటే నాడే ఆదోని జిల్లాను డిమాండ్ చేసేవారమన్నారు. ఆ సమయంలో ఈ విషయాన్ని జగనన్న ముందుంచినా పార్లమెంట్ స్థానాలను మాత్రమే జిల్లాలుగా చేస్తున్న విషయం వివరించారని గుర్తు చేశారు. 13 జిల్లాలను నాడు 26 జిల్లాలు చేసిన జగనన్న పాలన అయితే ఏడాదిన్నరలో కూటమి నేతలు 26కు అదనంగా 6 జిల్లాలు పెంచుతామని మూడంటే మూడు జిల్లాలను పెంచేందుకు పరిమితం చెయ్యడం ఏంటన్నారు. రాష్ట్రంలోనే అత్యదికంగా వెనుకబడిన ప్రాంతం ఆదోని డివిజన్ కావున ప్రాంతం అభివృద్ధికై ప్రజల ఆకాంక్షలు తీరేందుకు ఆదోని జిల్లా చెయ్యడమే లక్ష్యంగా కూటమి నేతలు అడుగులు వెయ్యాలన్నారు. ఇక్కడ ప్రాంతీయ నాయకులు తలోమాట మాట్లాడి జిల్లా ప్రకటనపై కాలయాపన చెయ్యడం మానుకోవాలని హితవు పలికారు. ఐదు నియోజకవర్గాలకు సంక్షేమ నిధులు, అభివృద్ధి బాటలు వేసేందకు కూటమి ప్రభుత్వం జిల్లా ప్రకటన వెంటనే ప్రకటించి తీరాలని డిమాండ్ చేవారు. ఈ కార్యక్రమంలో బుట్టా నీలకంఠప్ప, మురారిరెడ్డి, వీరుపాక్షిరెడ్డి, శివారెడ్డిగౌడు, నాగేశప్ప, నజీర్ అహమ్మద్, బసిరెడ్డి, తిమ్మాపురం బజారి, మధుబాబు, హహబూబ్‌బేగ్ సయ్యద్‌చాంద్ తదితరులు పాల్గొన్నారు.




నిరసనకు సంఘీబావం తెలుపుతున్న బుట్టా దంపతులు

సూర్య

సోమవారం 15 డిసెంబరు 2025

APPSC, TGPSC Group-1, 2, DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

# ధన్‌ఖడ్ రాజీనామా

**14వ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి 21-07-2025న రాజీనామా చేశారు. రెండేళ్ల పదవీకాలం ఉన్నా ఆయన పదవి నుంచి వైదొలగటం సంచలనం సృష్టించింది. రాజ్యసభ చైర్మన్ కూడా ఐన ఉపరాష్ట్రపతి తన పదవీ కాలానికి ముందే రాజీనామా చేయటం స్వతంత్ర భారత చరిత్రలో ఇది మూడోసారి. ఈ వివరాలు తెలుసుకుందాం...**

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ 21-07-2025న రాజీనామా చేశారు. రాజ్యసభ చైర్మన్ హోదాలో పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలి రోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన రాత్రికల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాలవల్లే తాను పదవి నుంచి వైదొలగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ చైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించుతున్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు 10 వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు.

**స్వతంత్ర భారత చరిత్రలో మూడో వ్యక్తి..**

స్వతంత్ర భారత చరిత్రలో ఉప రాష్ట్రపతి పదవిలో ఉండి పదవీకాలం ముగియకముందే రాజీనామా చేసిన వారిలో ధన్‌ఖడ్ మూడో వారు. అంతకుముందు ఇద్దరు రాజీనామా చేశారు. వారిలో వి.వి.గిరి రాష్ట్రపతి పదవికి పోటీ చేయడం కోసం రాజీనామా చేశారు. రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన భైరాన్‌సింగ్ షెకావత్ తన పదవీ కాలానికి నెల ముందుగా రాజీనామా చేశారు.

- రాజ్యాంగంలోని 67(ఎ) ప్రకారం ఆయన రాజీనామా చేశారు.
- అధ్యక్షులుగా ఎన్నికయ్యాక ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 68వ నింబంధన ప్రకారం ఉపరాష్ట్రపతి రాజీనామా చేసినా, మరణించినా, ఇతర కారణాల వలన ఖాళీ అయిన వెంటనే ఎన్నికలు జరగాల్సి ఉంది.
- ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వారు మిగిలిన కాలానికి కాకుండ ఐదేళ్ల వరకు పదవీలో ఉంటారు.
- ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయిన 60 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలి.

**భారత ఉపరాష్ట్రపతి- రాజ్యాంగ నిబంధనలు**

- **ఆర్టికల్ 63** - భారత ఉపరాష్ట్రపతి ఉంటారు
- **ఆర్టికల్ 64** - ఉపరాష్ట్రపతి మరే ఇతర వేతనంతో కూడిన పదవిని నిర్వహించరాదు మరియు కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ యొక్క వాస్తవిక చైర్మన్ గా పనిచేస్తారు.
- **ఆర్టికల్ 65** - కార్యాలయంలో స్వల్ప ఖాళీలు ఉన్నప్పుడు లేదా లేదా రాష్ట్రపతి లేనప్పుడు, ఉపరాష్ట్రపతి తన కోసం భర్తీ చేస్తారు
- **ఆర్టికల్ 66** - పార్లమెంటు ఉభయ సభల




ప్రతినిధులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఉపరాష్ట్రపతి ప్రతినిధుల సభలో గానీ, ఏ రాష్ట్ర శాసనసభలో గానీ పనిచేయడానికి అనుమతి లేదు.

- **ఆర్టికల్ 67** - నియమితులైన నాటి నుంచి ఉపరాష్ట్రపతి పదవిలో అయిదేళ్ల పాటు ఉండాలి.
- **ఆర్టికల్ 68** - పదవీకాలం ముగియకముందే ఉపరాష్ట్రపతి పదవీకాలం ముగియడంతో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు ఓటింగ్ నిర్వహించాలి.
- ఉప రాష్ట్రపతి మరణం, రాజీనామా లేదా తొలగింపుతో మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేయడానికి వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలి.
- **ఆర్టికల్ 69**- ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి ముందు లేదా ఆ హోదాలో తాను నామినేట్ చేసిన వ్యక్తి ముందు ప్రమాణం చేయాలి.
- **ఆర్టికల్ 70**- ఇతర అత్యవసర పరిస్థితుల్లో రాష్ట్రపతి విధులు నిర్వర్తిస్తారు.

**ఉపాధ్యక్షుడి గురించి వివరాలు**

- దేశంలో ఇప్పటిదాకా 16 సార్లు ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగగా నాలుగు సార్లే ఏకగ్రీవమైంది.
- ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపరాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాథక్, మహ్మద్ హిదాయతుల్లా, శంకర్ దయాళ్ శర్మ,
- అత్యధిక కాలం పనిచేసిన ఉపరాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, మహ్మద్ అన్సారీ – 10 సంవత్సరాలు
- రెండు సార్లు రాష్ట్రపతులుగా పనిచేసినది సర్వేపల్లి రాధాకృష్ణన్, మహ్మద్ అన్సారీ
- అతి తక్కువ కాలం పనిచేసిన రాష్ట్రపతి వివిగిరి 1 సంవత్సరం 355 రోజులు
- తొలి దళిత ఉపరాష్ట్రపతి కెఆర్.నారాయణన్
- ఉపరాష్ట్రపదవి నిర్వహించి రాష్ట్రపతి పదవికి పోటీ చేసి ఓడిపోయిన ఏకైక వ్యక్తి భైరాన్ సింగ్ షెకావత్
- పదవికి తొలి సారిగా రాజీనామ చేసిన ఉపరాష్ట్రపతి - వి.వి.గిరి
- ఉపరాష్ట్రపతి పదవికి పదవీకాలంలో రాజీనామా చేసినది- వి.వి.గిరి, భైరాన్ సింగ్ షెకావత్, జగదీప్ ధన్‌ఖడ్

**ఉపరాష్ట్రపతిగా పనిచేసి రాష్ట్రపతులుగా పనిచేసిన వారు**

సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, వి.వి.గిరి, ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్.

- స్వాతంత్ర్యానంతరం జన్మించిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్
- పదవీకాలంలో మరణించిన ఉపరాష్ట్రపతి కృష్ణకాంత్
- అధ్యక్షులుగా ఎన్నికయ్యాక ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.
- రాజ్యసభలో నామినేటెడ్ సభ్యులకు ఓటు హక్కు ఉంటుంది.

**ఉపరాష్ట్రపతి ఎన్నిక విధానం**

- పార్లమెంట్ ఉభయసభలో సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకొంటారు.
- లోక్‌సభలో ప్రస్తుతం 542 మంది సభ్యులున్నారు. పశ్చిమ బెంగాల్ లోని బసీర్ హాట్ సీటు ఖాళీగా ఉన్నది.
- రాజ్యసభలో 240 మంది ఉన్నారు. 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

**పార్లమెంట్ సభ్యుల వివరాలు**

లోక్‌సభ ప్రస్తుత సభ్యుల సంఖ్య 543. రాజ్యసభలో గరిష్టంగా 250 మంది సభ్యులు ఉంటారు, కానీ ప్రస్తుత సభ్యుల సంఖ్య 245. వీరిలో 233 మంది రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు, మరియు 12 మంది రాష్ట్రపతి నామినేట్ చేయబడతారు.

- లోక్‌సభలో గరిష్ట బలం- 550 (రాష్ట్రాల నుండి 530, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 20)
- ఎన్నుకోబడిన సభ్యులు 543

**రాజ్యసభలో ప్రస్తుత బలబలాలు**

- ఎన్డీయే 133, ఇండియా కూటమి 78, ఇతరులు 29, ఖాళీలు 5

**లోక్‌సభలో సభలో ప్రస్తుత బలబలాలు**

- ఎన్డీయే 293, ఇండియా కూటమి 234, ఇతరులు 15, ఖాళీలు 1
- నలుగురు నామినేటెడ్ సభ్యులతో కలిపి ఉభయ సభల మొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మొత్తంగా 422 మంది సభ్యులు ఎన్డీయేకు అనుకూలంగా ఉన్నారు. అంటే నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే అభ్యర్థి ఎన్నిక లాంఛనమే.

## ఉపరాష్ట్రపతులుగా పనిచేసిన వ్యక్తుల వివరాలు

| ఉపరాష్ట్రపతి | రాష్ట్రం | పదవీకాలం | పోటీ అభ్యర్థి |
|---|---|---|---|
| 1. సర్వేపల్లి రాధాకృష్ణన్ | తమిళనాడు | 1952-1962 | ఏకగ్రీవం |
| 2. జాకీర్ హుస్సేన్ | ఆంధ్రప్రదేశ్ | 1962-1967 | ఎన్.సి.సమంత్సిన్హార్ |
| 3. వివి.గిరి | ఒడిశా | 1967-1969 | మహ్మమద్ హబీబ్ |
| 4. గోపాల్ స్వరూప్ పాథక్ | ఉత్తర ప్రదేశ్ | 1969-1974 | ఏకగ్రీవం |
| 5. బి.డి.జెట | కర్ణాటక | 1974-1979 | నిరల్ ఎనెమ్ హోరో |
| 6. మహ్మమద్ హిదాయితుల్లా | మధ్యప్రదేశ్ | 1979-1984 | ఏకగ్రీవం |
| 7. రామస్వామి వెంకట్రామన | తమిళనాడు | 1984-1987 | బిసి కాంబ్లే |
| 8. శంకర్ దయాళ్ శర్మ | మధ్యప్రదేశ్ | 1987-1992 | ఏకగ్రీవం |
| 9. కె.ఆర్.నారాయణన్ | కేరళ | 1992-1997 | కాకా జోగిందర్ సింగ్ |
| 10. కృష్ణకాంత్ | పంజాబ్ | 1997-2022 | సుర్జీత్‌సింగ్ బర్నాల్ |
| 11. భైరోన్ సింగ్ షెకావత్ | రాజస్థాన్ | 2002-2007 | సుశీల్ కుమార్ సిందే |
| 12. మహ్మద్ అన్సారీ | పశ్చిమబెంగాల్ | 2007-2012 | నజ్మా హెప్తుల్లా |
| మహ్మద్ అన్సారీ | | 2012-2017 | జశ్వంత్ సింగ్ |
| 13. వెంకయ్య నాయుడు | ఆంధ్రప్రధేశ్ | 2017-2022 | గోపాల కృష్ణ గాంధీ |
| 14. జగదీప్ ధన్‌ఖడ్ | రాజస్థాన్ | 2022-2025 | మార్గరెట్ అల్వా |

### జగదీప్ ధన్‌ఖడ్ రాజకీయ ప్రస్థానం

- **జననం** : మే18,1951న రాజస్థాన్‌లోని ఝుంఝును జిల్లాలోని కితానా గ్రామంలో హిందూ రాజస్థానీ కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గోకల్‌చంద్, కేసరీ దేవి.
- 1979లో రాజస్థాన్‌హైకోర్టులో లాయర్‌గా చేరిక
- 9వ లోక్‌సభ సభ్యుడిగా 1989-91 ఎన్నిక
- 1989లో జనతాదళ్ ఎంపిగా ఎన్నిక
- చంద్రశేఖర్ కేబినెట్‌లో పార్లమెంట్ వ్యవహారాల సహాయమంత్రిగా పని చేశారు.(1990-91)
- రాజస్థాన్ రాష్ట్ర శాసనసభ (1993-98) కు అజ్మీర్ కిషన్‌ఘడ్ నియోజకవర్గం నుండి శాసన సభ్యుడిగా ఎన్నిక.
- 2003లో బిజెపీలో చేరిక
- 2019-22 పశ్చిమ బెంగాల్ గవర్నర్ గా నియామకం.

అనంతారపు కృష్ణయ్య, డైరెక్టర్
శ్రీ సాయి కోచింగ్ సెంటర్, కోదాడ,
సూర్యాపేట (జిల్లా),
99487 50605



### శ్రీదాశరథి కృష్ణమాచార్య అవార్డు

ప్రతిష్ఠాత్మక శ్రీదాశరథి కృష్ణమాచార్య అవార్డును 2025 సంవత్సరానికి ప్రముఖ కవి, వ్యాసకర్త అన్నవరం దేవేందర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జులై 22న దాశరథి జయంతి సందర్భంగా ప్రభుత్వం ఈ సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేస్తోంది. ఈ అవార్డును సాహిత్యరంగంలో విశేష సేవలు అందించిన కవులకు, రచయితలకు ప్రధానం చేస్తారు.

For Daily Current Affairs
శ్రీ సాయి కోచింగ్ సెంటర్,
YOU TUBE CHANNEL

## ఏపి వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కమిటీ ఎన్నిక


ఎన్నికైన నాగరాజు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** ఏపి వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాస) పట్టణ కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి నబీ రసూల్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో కొళాయిల రాముడు అధ్యక్షతన ఏపి వ్యకాస పట్టణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపి వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నబీరసూల్, సిపిఐ మండల కార్యదర్శి రాజు, వ్యకాస నియోజకవర్గ కార్యదర్శి శేషకుమార్‌లు హాజరయ్యారు. ఏపి వ్యకాస పట్టణ కమిటీని జిల్లా కార్యదర్శి నబీరసూల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా కాటేన్న గారి నాగరాజు, ఉపాధ్యక్షులుగా బి విశ్వనాథ్, ఈశ్వరయ్య ఆచారి, కార్యదర్శిగా జి రామాంజనేయులు, సహాయ కార్యదర్శిగా జి వెంకటస్వామి, బి నగేష్, కోశాధికారిగా ఏడుకొండలును, కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులుగా ద12మందితో కూడిన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మిగులు భూములను వ్యవసాయ కార్మికులకు పంచే వరకు పోరాడుతామన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలల పోస్ట్ గ్రాడ్యుయేట్ శిక్షణ బలోపేతం


రిజిస్ట్రార్‌ను డాక్టర్ రాధికారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆదివారం ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈసమావేశంలో విశిష్ట అతిథులు ఐపీఎస్ ఏపీ అధ్యక్షుడు డాక్టర్ లోకేశ్వరరెడ్డి, హైదరాబాద్‌కు చెందిన సీనియర్ సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రసాద్‌రావు, ఎన్టీఆర్ యుహెచ్ఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, ఏపీఎంసీ అబ్జర్వర్ డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ, ఐపీఎస్ ఏపీ ఎస్‌బి ఆఫీస్ బేరర్లు, తదితరులు వైద్య విద్య ఆధారాల ఆధారిత అభ్యాసం సమగ్ర మానసిక సంరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. రెండు రోజుల పాటు జరిగిన శాస్త్రీయ సెషన్లలో ఉపన్యాసాలు, కేస్ ఆధారిత చర్చలు, ఇంటరాక్టివ్ విభాగాలు ఉన్నాయి. డాక్టర్ ప్రభాకర్ పీజీ క్విజ్ ప్రోగ్రాం వంటి విద్యా కార్యకలాపాలు సీఎంఈ పోటీతత్వం, ఆకర్షణీయమైన కోణాన్ని జోడించాయి.

## రౌడీషీటర్స్‌కు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండలంలోని పలు గ్రామాల్లోని నేర సంబంధం కల్గినరౌడీ షీటర్స్ ను ఆదివారం పెద్దకడబూరు పోలీస్‌స్టేషన్ కు పిలిపించి ఎస్ఐ నిరంజన్ కుమార్ రెడ్డి కౌన్సిలింగ్ఇచ్చారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మీయొక్క గ్రామాలలో ఏలాంటి గోడవలుకు వెళ్ళకుండా. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం కాకుండా గ్రామ బహిస్కరణ చేస్తామని అయన హెచ్చరించారు.

## ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలి- జేఏసి కన్వీనర్


దీక్ష నిర్వహిస్తున్న నాయకులు

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని, అప్పుడే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని జేఏసి కన్వీనర్ రామతీర్థం అమరేష్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహారదీక్ష మూడవ రోజుకు చేరింది. రాయలసీమ అభ్యుదయ విద్యార్థి సంఘం నాయకులు మోహన్ దీక్షకు మద్దతు తెలిపారు. మూడవ రోజులో బుదూరు గ్రామానికి చెందిన సంసోను, జయన్న, బుడమన్న, యేసేపు, చిన్నోడు, లక్ష్మన్న, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ స్థలం కబ్జాపై పోరాటం ఆగదు

**:– రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**


మాట్లాడుతున్న గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలో ఉన్న గ్రంథాలయ సంస్థ స్థలం కబ్జా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని వక్తలు పేర్కొన్నారు. పట్టణంలో ఆదివారం యూత్ రిక్రియేషన్ సెంటర్‌లో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతిఒక్కరు గ్రంథాలయ సంస్థ స్థలం కబ్జాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ పట్టాలు సృష్టించుకుని లైబ్రరీ స్థలం కబ్జా చేస్తే పోరాటం చేయక తప్పదని వక్తలు పేర్కొన్నారు. దొంగ పట్టాలు సృష్టించుకుని గ్రంథాలయ స్థలం కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేస్తుంటే గ్రామ పంచాయతీ ఏమి చేస్తోందని నిలదీశారు. గ్రామ పంచాయతీ పాలక వర్గానికి అన్ని తెలిసినా ఎందుకు మిన్నకుండ చోద్యం చూస్తున్నారని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణం ఆపాలని, ప్రభుత్వ స్థలం కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# యూనాని వైద్యంతో.. చెంచులకు వైద్య సేవలు

- చెంచుగూడేల్లో వైద్య సేవలందిస్తున్న యూనాని వైద్యశాల
- చెంచులు యూనాని వైద్యాన్ని సద్వినియోం చేసుకోవాలి
- డాక్టర్ సయస్తా తబుస్తుమ్


చెంచు గూడేల్లో యూనినా వైద్యసేవలందిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** యూనాని వైద్యంతో అటవీ ప్రాంతంలో జీవనం సాగించే చెంచులకు మెరుగైన, సైడ్ ఎఫెక్ట్‌లేని మందులతో ఆరోగ్యసేవలందించాలని రాష్ట్ర, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మినిష్ట్రి ఆఫ్ ఆయూస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని యూనాని వైద్యశాల వైద్యులు డా. సయస్తా తబుస్తామ్ అన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచుగూడేల్లో మొబైల్ వైద్యసేవలను యూనాని వైద్యశాల ఆధ్వర్యంలో చెంచులకు ఉచితంగా మందులను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సయస్తా తబుస్తుమ్ మాట్లాడుతూ హోమిమోపతి, అల్లోపతి లాగానే యూనాని మందులు కూడా పనిచేస్తాయని అన్నారు. యూనాని మందుల వాడకం వల్ల రోగాలు త్వరగా తగ్గడంతో పాటు వీటి వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్‌లు ఉండవన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు చెంచుగూడేల్లో పర్యటిస్తు యూనాని వైద్యాన్ని అందిస్తున్నామని అన్నారు. యూనాని వైద్యం, మందుల గురించి సరిగా అవగాహన లేకపోవడం వల్ల సక్రమంగా వినియోగించుకోవడం లేదని, ప్రతి ఒక్కరు యూనాని వైద్యం గురించి అవగాహన కలిగి ఉండాలని చెబుతూ వారికి వివరించడం జరిగిందన్నారు. గూడేల్లోని ప్రజలు యూనాని వైద్య సేవలను సద్వినియోగం చేసుకోని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, కరిముల్ల,సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి


మాట్లాడుతున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** హంద్రీనీవా కాలువ ద్వారా జిల్లాలో పంటపొలాలకు నీరు అందించి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి గుండ్రేవేల ప్రాజెక్టు ద్వారా కోడుమూరు నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగునీరు అందించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ భవన్ నందు సిపిఐ నియోజకవర్గ గూడూరు, సి బెళగల్, కోడుమూరు మండలాల జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శి బి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లెనిన్ బాబు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఈ నెల 25న జరిగే పార్టీ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, రైతాంగ కార్మిక మహిళ సమస్యలపై చర్చించి భవిష్య ఉద్యమాలకు రూపకల్పన చేస్తామన్నారు. పరిశ్రమల స్థాపన కోసం ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మాధవ స్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి శేష్ కుమార్, సహాయ కార్యదర్శి మద్దూరు చిన్న రాముడు, సీనియర్ నాయకులు భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, నాయకులు రంగస్వామి, అల్తాఫ్, గూడూరు ఏఐటియుసి అధ్యక్షుడు రాజు, సిపిఐ నాయకులు శేషు, దుబ్బన్న, వ్యకాస నాయకులు భాస్కర్, మహిళా సమైక్య జిల్లా సమితి సభ్యులు సులోచనమ్మ, ఏఐటియుసి నాయకులు సుంకన్న, విశ్వనాథ్, వల్కూరు కార్యదర్శి కుళాయిల రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఘంటసాల జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి


ఘంటసాలకు నివాళులర్పిస్తున్న వక్తలు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మధు గాయకుడు పద్మశ్రీ ఘంటసాల జీవిత చరిత్రను విద్యార్థులకు తెలిపే విధంగా పాఠ్యాంశంగా మార్చాలని ప్రకాశం జిల్లా ఘంటసాల సంఘం అధ్యక్షులు నాగశ్రీ, గుంతకల్లు ఘంటసాల అభిమాన సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పాకాల కొండయ్యలు తెలిపారు. ఆదివారం టీజీవి కళాక్షేత్రంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీశైలం ప్రాజెక్టు పాకాల కొండయ్య నిర్వహణలో ఘంటసాల సంగీత విభావరి జరిగింది. ముందుగా కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వళన చేశారు. అనంతరం గాయనీ, గాయకులు విజయవాడ జెస్సి, గుంతకల్ వీరలక్ష్మి, కర్నూలు లక్ష్మి, మహేష్‌లతో పాటు శ్రీనివాసులు, నాగశ్రీ, పత్తి ఓబులయ్య, రామాంజనేయులు, కొండయ్యలను సత్కరించారు. అనంతరం ఘంటసాల పాడిన పాటలు ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమ నిర్వాహకులుగా కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, కార్యదర్శి యాగంటి ఈశ్వర్‌లు నిర్వహించారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి


అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెల్పుతున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** రాష్ట్రంలో ఉన్న దళిత క్రైస్తవులకు ఎస్.సి హోదా కల్పించాలని మాల సంఘాల జేఏసి రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఆదివారంనాడు బనగానపల్లె పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 15శాతం నుండి 20శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. దళిత క్రిష్టియన్లకు తమిళనాడులో ఎస్.సిహోదా కల్పించడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా మాలమహానాడు నూతన కమిటీని నియమించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నేతలు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం తగిలిందని ఘర్షణ .. యువకులకు రక్తగాయాలు

**★ఇరువర్గాలపై కేసు నమోదు**

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ద్విచకర్వాహనం తగిలిందని యువకుల మధ్య జరిగిన ఘర్షన తలలకు బలమైన రక్తగాయాలు అయ్యాయి .. చిన్నపాటి విషయాల్లో ఉద్రేకానికి లోనై చేసుకున్న గలాటాలో 11 వార్డుకు చెందిన సాయిచరణ్, జగదీష్‌కు తలలకు బలమైన గాయాలు అయ్యాయి.. ఈదే గొడవలో సాహీద్ అనే యువకుడికి కూడా తలకు గాయం అయిన నేపధ్యంలో ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసినట్లు సిఐ శ్రీనివాసులు విలేఖర్లకు వెల్లడించారు.

సూర్య



# హెూమియోతో 'మాటలేరాని ఆరేళ్ళ చిన్నారికి మాటలొచ్చాయ్'

**-రెండు నెలల్లోనే చిన్నారి చరితకు మాటలు తెప్పించిన హెూమియో డాక్టర్ భాస్కర్ రెడ్డి**
**-దయాల్బాగు రాధాస్వామి చారిటబుల్ హెూమియో డిస్పెన్సరి ఉచిత వైద్య శిబిరంపై ప్రశంసలు**



కోటేకల్లులో.. చిన్నారితో మాటలు పలికిస్తున్న హెూమియో డాక్టర్ భాస్కర్ రెడ్డి

**ఎమ్మిగనూరు అర్బన్, మేజర్ న్యూస్:** సాధారణంగా పిల్లలు ఒక సంవత్సరం వచ్చేసరికి కొన్ని పదాలు మాట్లాడటం, రెండేళ్ల వయసులో చిన్న చిన్న వాక్యాలు పలకడాన్ని ప్రారంభించడం సహజం. రెండు మూడేళ్లు దాటినా పిల్లలు సరిగా మాట్లాడలేకపోతే ఆ పిల్లల తల్లిదండ్రులు పడుతున్న మనోవేదన అంతా ఇంతాకాదు. అయితే, ఐదేళ్లు గడిచినా మాటలేరాని ఓ చిన్నారికి హెూమియో చక్కని చికిత్సతో ఆరేళ్ళ పాప పలుకే బంగారం అయ్యేలా ఉచితంగా చికిత్స అందించాడు దయాల్బాగు రాధాస్వామి చారిటబుల్ హెూమియో డిస్పెన్సరి కర్నూలు ప్రముఖ హెూమియో డాక్టర్ భాస్కర్ రెడ్డి. రాళ్ళదొడ్డి గ్రామానికి చెందిన గొల్ల భాస్కర్, రేణుక దంపతుల గారాల కూతురు చరిత అనే చిన్నారికి అయిదేళ్ళు గడిచినా మాటలు రాకపోవడంతో వారు ఎంతో ఆందోళన చెందారు. ఆసుపత్రుల చుట్టూ ఎక్కడెక్కడో తిరిగారు. అయినా ఫలితం లేకుండా పోయింది. అయితే.., దయాల్బాగు రాధాస్వామి చారిటబుల్ హెూమియో డిస్పెన్సరి కర్నూలు వారిఆధ్వర్యంలో.. ఎమ్మిగనూరు మండలం కోటేకల్లు గ్రామంలో ప్రతి నెల రెండవ శనివారం హెూమియో వైద్యుడు భాస్కర్ రెడ్డి ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని తెలుసుకుని తల్లిదండ్రులు అక్కడికి వెళ్ళారు. చిన్నారికి మాటలు రాని పరిస్థితి గురించి హెూమియో వైద్యుడికి వివరించారు. అయితే చరితకు తప్పకుండా మాటలు వస్తాయి. ఆందోళన చెందవలసిన అవసరమే లేదని డాక్టర్ భాస్కర్‌రెడ్డి వారికి భరోసా ఇచ్చి హెూమియో చికిత్సను ప్రారంభించారు. కేవలం రెండే రెండు నెలల్లో అద్భుతమైన ఫలితం కనిపించింది. చరితకు మాటలు వచ్చాయి. అందరినీపల కరిస్తుంది. అన్నింటికీ సమాధానం చెబుతుంది. మొన్నటివరకు ఒకటి రెండు కూడా పలుకలేని చరిత ఇప్పుడు స్పష్టంగా ముద్దు ముద్దుగా మాట్లాడటంతో ఆ తల్లిదండ్రుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. ఇదంతా హెూమియో డాక్టర్ భాస్కర్‌రెడ్డి వారి ఉచిత హెూమియో మందుల మహత్యమేనని తల్లిదండ్రులు భాస్కర్, రేణుకలు సంతోషం వ్యక్తం చేశారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మాలాంటి ఎంతోమంది అభాగ్యులకు, పేదలకు ఉచితంగా హెూమియో వైద్యం అందిస్తున్న భాస్కర్ రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ముగిసిన భూషణ్ రావు మెమోరియల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్



విజేతలతో మంత్రి టీజీ భరత్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** మూడురోజుల పాటు కర్నూలు నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో జరిగిన స్వర్గీయ భూషణ్ రావు స్మారక రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందని, ఉద్యోగ, ఉన్నత విద్య అవకాశాల్లో రెండు శాతం ఉన్న రిజర్వేషన్లు మూడు శాతానికి పెంచి యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలను సైతం ఇస్తున్నట్లు తెలిపారు. క్రీడా గురువు బాస్కెట్‌బాల్ కోచ్ భూషణ్‌రావు చేసిన సేవలు మరువలేనివని ఆయన స్మారకార్థం రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించడం హర్షణీయమన్నారు. విజేతల వివరాలను నిర్వాహక కార్యదర్శి దాదాబాష ప్రకటించారు. అనంతపూర్ జట్టు మొదటి, రాజమండ్రి ద్వితీయ, చిత్తూరు తృతీయ స్థానాలు సాధించగా కర్నూలు జట్టు సాధించి ట్రోఫీని అందుకుంది.

# హిందూవులందరూ జాతి,భష విబేధాలు మరిచి కలిసి కట్టుగా ఉండాలి

**– శ్రీ మఠం పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు**



మాట్లాడుతున్న మఠం పీఠాధిపతి

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** హిందూవులందరూ జాతీయ ప్రాంతయ విభేదాలను మరచి కలిసికట్టుగా ఉండాలని మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని హె చ్ఆర్‌బి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళన సభ్యులు పిల్లలు, పూలమాలలతో స్వాగతం పలికారు. అనంతరం సభ వేదిక పై రాఘవేంద్ర స్వామి, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామిజి మాట్లాడుతూ, హిందూవులందరూ ప్రాంతీయ విభేదాలను మరచి ఐక్యమత్యంతో ఉంటూ, సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సనాతన ధర్మాన్ని ప్రాముఖ్యత తెలిపేందుకే రాష్ట్రీయ స్వయం సేవా సంఘాన్ని మన పెద్దలు స్థాపించడం జరిగిందన్నారు. హిందూ ధర్మం అందరికి సమానమేనన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ గురించి ఇతర రాష్ట్రాల్లో ఇతర వ్యక్తులు అవహేళన చేసి మాట్లాడినప్పుడు రాఘవేంద్ర మఠం తరఫుపన మాధ్యమాల్లో ఖండించడం జరిగిందన్నారు. హిందూవులందరూ ఏకమై ధర్మాన్ని కాపాడుకుంటూ భావి తరాలకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత ద్బావన ప్రముఖ్ ఓలేటి సత్యనారాయణ హాజరై హిందూ ధర్మ పరీరక్షణపై విశిష్ట ఉద్ఘాటన చేశారు. ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాస్ రావు, సర్పంచ్ భీమయ్య, హిందూ సమ్మేళన సమితి సభ్యులు రఘు, శాంతయ్య, శివ, హనుమంతు, కురువ మల్లికార్జున, తదితర ఆర్‌ఎస్‌ఎస సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# వైభవంగా హిందూ సమ్మేళనం..

**-తరలివచ్చిన హిందూ బంధువులు**
**-అలరించిన చిన్నారుల సాంస్క ృతిక కార్యక్రమాలు**



కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిధులు

**డోన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని స్థానిక శ్రీసుధ స్కూల్(యస్.కె.పి) హైస్కూల్ వెనుక ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన కార్యక్రమానికి ప్రతి హిందువు తరలిరావాలని డోన్ హిందూ సమ్మేళన సమితి వారు ఇచ్చిన పిలుపులో భాగంగా హిందూ బంధువులు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక వివేకానంద విగ్రహం నుండి సభా ప్రాంగణం వరకు నిర్వహించిన పాదయాత్రలో హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిధులు డోన్ ఇస్కాన్ రఘునందన్ దాస్ ప్రభూజీ, ఉంగరానిగుండ్ల వీరానందస్వామిజీ, హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు, శ్రీసుధ విద్యా సంస్థల గౌరవ అధ్యక్షులు యస్.సుదర్శన్, డోన్ మున్సిపల్ కమీషనర్ ప్రసాద్‌గౌడ్, మాతాజి ప్రవచనకర్త అనురాధ, ప్రధాన వక్త ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత ప్రచార ప్రముఖ్ బయ్యావాసు, విశిష్ట అతిధి పాతాళం సుబ్బారావులు వారి సందేశాన్ని వినిపించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్క ృతిక కార్యక్రమాలలో చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే తరలివచ్చిన హిందూ బంధువులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# భవిష్యత్తులో ఎలాంటి లీకేజీలు రాకుండా చూడండి

**నాణ్యంగా పనులు చేయండంటూ అధికారులకు మంత్రి బి.సి ఆదేశాలు**



ఎస్.ఆర్.బి.సి అధికారులతో మాట్లాడుతున్న మంత్రి బి.సి

**అవుకుమేజర్,న్యూస్:** అవుకు రిజర్వాయర్‌కు భవిష్యత్తులో ఎలాంటి లీకేజి సమస్యలు తలెత్తకుండా నాణ్యంగా శాస్వత ప్రాతిపదికన పనులు చేయాలని ఎస్.ఆర్.బి.సి అధికారులను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. ఆయన ఆదివారం రివిట్‌మెంట్ మరమ్మత్తు పనులు జరుగుతున్న ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ మరమ్మత్తుల కోసం కోటి రూపాయలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ మొత్తం చాలకపోతే మరిన్ని నిధులను ప్రభుత్వం నుండి తాను మంజూరు చేయించగలనని ఈ సందర్భంగా అన్నారు. లీకేజిల గురించి ప్రజలెవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని వాటివల్ల ఎటువంటి ప్రమాదాలు సంభవించే అవకాశం లేదని అన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం ప్రమాదానికి గురై మూతపడిన అవుకు రిజర్వాయర్‌లో బోటింగ్‌ను సాధ్యమైనంత త్వరలో పునఃప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని అలాగే ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కూడా న్యాయం చేస్తామని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.బి.సి ఎస్.ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఈ.ఈ శుభకుమార్, పలువురు ఎస్.ఆర్.సి అధికారులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయ భాస్కర్ రెడ్డి, పలువురు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కర్నూల్ రేంజ్‌లో 31 మంది సిఐల బదిలీలు

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్:** కర్నూల్ రేంజ్ ఫోర్త్ జోన్ లో ఉన్న 31 మంది సీఐలను కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవేట్ బదిలీ చేశారు. ఆదివారం కర్నూలు రేంజ్ లోని కర్నూలు, నంద్యాల, అన్నమయ్య, కడప జిల్లాలో ఉన్న 31 మంది సీఐలను బదిలీ చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారు వెంటనే తమకు కేటాయించిన స్టేషన్లో విధులు నిర్వహించాలని ఆయన తెలిపారు.

# ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించిన మంత్రి బి.సి



అర్జీలను స్వీకరిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారంనాడు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి పలు విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరిత గతిన సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్‌లు, ఉద్యోగ ఉపాధి అవకాశాల వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు పోవాలి..!

**-దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి -ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలని, వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇచ్చిన మాట ప్రకారం రూ. 6 వేలు పెన్షన్ అందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కిందని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి, రాష్ట్ర దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ జి.నారాయణ స్వామిలు అన్నారు. స్థానిక కుర్ని కల్యాణ మండపంలో దివ్యాంగుల సాధికారత ఫోరం (డిఈఎఫ్) అధ్యక్షులు బిసి నాగరాజు అధ్యక్షతన, రాష్ట్ర డిఈఎఫ్ గౌరవాధ్యక్షులు మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో 66వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల సాధికారత కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మూడు వేల రూపాయలు పెన్షన్ ను ఆరు వేల రూపాయలకు పెంచిందని అదేవిధంగా దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఇంద్ర ధనుస్సు అనే అత్యద్భుతమైన పథకాలు అమలు చేయాలని నిర్ణయించారని తెలిపారు. గత ప్రభుత్వం దివ్యాంగుల సాధికారతను పూర్తిగా విస్మరించిందన్నారు.డిఈఎఫ్ జిల్లా విభాగ ం నాయకులు, నియోజకవర్గ స్థాయి దివ్యాంగులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.